ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాలలో
విజ్ఞాన్ పత్రికకు
విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA
APTEL/2024/89102
# విజ్ఞాన్ పత్రిక
తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)
సంపుటి : 02 సంచిక : 132 చీఫ్ ఎడిటర్.. కలికి ఉదయ్ కుమార్ రెడ్డి, పేజిలు : 08, వెల రూ. 1/- శుక్రవారం - 12 - జూన్ - 2026

### కదిరి పట్టణంలోని లక్ష్మీ నరసింహ స్వామివారి
## కోనేరు నిర్మాణంలో కోట్లు కొట్టేశారు



- బీజేపీ సీనియర్ నేత యస్. విష్ణువర్ధన్ రెడ్డి, జనసేన నేత బైరవ ప్రసాద్, తెలుగుదేశం నేత నాగేంద్ర ప్రసాద్ మరియు సోమ్లా నాయక్ మాట్లాడారు.
- కోనేరు రిపేర్ల పేరుతో రెండు దశల్లో దాదాపు రూ. 6 కోట్ల బిల్లులు దోచేశారని ఆరోపణ.

బీజేపీ సీనియర్ నేత యస్. విష్ణువర్ధన్ రెడ్డి, జనసేన నేత బైరవ ప్రసాద్, తెలుగుదేశం నేత నాగేంద్ర ప్రసాద్ మరియు సోమ్లా నాయక్ మాట్లాడారు.కోనేరు రిపేర్ల పేరుతో రెండు దశల్లో దాదాపు రూ. 6 కోట్ల బిల్లులు దోచేశారని ఆరోపణ.దేవాదాయ శాఖ అధికారులు బినామీ కాంట్రాక్టర్ల అవతారం ఎత్తారు.గత 6 నెలల్లో పూర్తి చేయాల్సిన పనిని 6 సంవత్సరాలుగా చేస్తున్నారుగుడిలో అదనపు నిర్మాణాల పేరుతో కోట్లాది రూపాయలను నామినేషన్ పేరుతో నిత్యం దోచేశారు.వరదలు వచ్చినప్పుడు మిగతా 2లో

# అమరావతిలో సీజీపీవోఏ ప్రాజెక్ట్‌కు
# కేంద్ర కేబినెట్ ఆమోదం.. సీఎం హర్షం

**చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎంఓయూల ఛేజింగ్**

**రాష్ట్రానికి వరదలా పెట్టుబడులు...**

**ప్రాసెస్ లోకి వచ్చిన 68 శాతం ఎంఓయూలు**

**పెట్టుబడుల సాకారానికి నిత్యం కేంద్రంతో సంప్రదింపులు**

- ★ రెండేళ్ల కాలంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిన 800 కంపెనీలు
- ★ ఎంఓయూల అమలుకు ప్రత్యేక నోడల్ అధికారులు... జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక బాధ్యతలు
- ★ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో మారుతోన్న ఏపీ ముఖ చిత్రం
- ★ అమరావతిలో సీజీపీవోఏ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది.
- ★ ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.
- ★ ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు.
- ★ ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర ప్రభుత్వ సంస్థలను మరింత బలోపేతం చేస్తోందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.
- ★ ఆయా విభాగాల మధ్య సమన్వయం పెరిగి, ప్రజలకు సేవలు మరింత సమర్థవంతంగా అందుతాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



అమరావతిలో సీజీపీవోఏ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర ప్రభుత్వ సంస్థలను మరింత బలోపేతం చేస్తోందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.ఆయా విభాగాల మధ్య సమన్వయం పెరిగి, ప్రజలకు సేవలు మరింత సమర్థవంతంగా అందుతాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన ప్రోత్సాహకంగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. రాజధాని నగరానికి అవసరమైన పరిపాలనా మౌలిక సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని మిగతా 2లో

## ప్రమాదం దురదృష్టకరం : బొత్స సత్యనారాయణ



- ⌘ స్టీల్‌ప్లాంట్‌లో ప్రమాదం వెనుక కుట్ర కోణం దాగుందని, సంస్థ ప్రైవేటీకరణ కుట్రలతోనే ఉక్కు కర్మాగారంలో ప్రమాదాలు జరుగుతున్నాయని శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ రీజినల్ కో-- ఆర్డినేటర్ కురసాల కన్నబాబు అన్నారు
- ⌘ కార్మికుల ప్రాణాలతో చంద్రబాబు కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు.

స్టీల్‌ప్లాంట్‌లో ప్రమాదం వెనుక కుట్ర కోణం దాగుందని, సంస్థ ప్రైవేటీకరణ కుట్రలతోనే ఉక్కు కర్మాగారంలో ప్రమాదాలు జరుగుతున్నాయని శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ రీజినల్ కో-- ఆర్డినేటర్ మిగతా 2లో

## రెండు వారాల్లో కీలక ప్రకటన: ట్రంప్

- అమెరికా అధ్యక్షుడ్ని డొనాల్డ్ ట్రంప్ మరోసారి రెచ్చిపోయారు.
- అమెరికా హెలికాప్టర్ అపాచీపై దాడి చేసింది ఇరాన్ అని ఆరోపించారు.
- ఈ ఘటనపై ఎట్టిపరిస్థితుల్లో ప్రతీకారం తీర్చుకొని తీరుతామని ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చారు.



వాషింగ్టన్, డీసీ: అమెరికా అధ్యక్షుడ్ని డొనాల్డ్ ట్రంప్ మరోసారి రెచ్చిపోయారు.అమెరికా హెలికాప్టర్ అపాచీపై దాడి చేసింది ఇరాన్ అని ఆరోపించారు. ఈ ఘటనపై ఎట్టిపరిస్థితుల్లో మిగతా 2లో

## ఆ పరిస్థితికి సిద్ధంగా ఉండాలి”

- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత ప్రమాదకర దశకు చేరుకుంటున్నాయా. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీసుకున్న సంచలన నిర్ణయం అవుననే అంటోంది.
- “అమెరికా మద్దతు లేకుండానే ఇరాన్‌ను ఎదుర్కోవాల్సిన పరిస్థితి రావొచ్చు.



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత ప్రమాదకర దశకు చేరుకుంటున్నాయా. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీసుకున్న సంచలన నిర్ణయం అవుననే అంటోంది. మిగతా 2లో

## ఐర్లాండ్‌లో చెలరేగిన అల్లర్లు: కత్తిపోట్ల ఘటనతో..

- ఉత్తర ఐర్లాండ్ రాజధాని బెల్‌ఫాస్ట్‌లో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఒక స్థానిక వ్యక్తిపై సుడాన్ దేశానికి చెందిన శరణార్థి జరిపిన కత్తిపోట్ల దాడి.. నగరంలో భారీ ఎత్తున వలస వ్యతిరేక అల్లర్లకు దారితీసింది.
- పరిస్థితి చేయిదాటిపోవడంతో అల్లర్లను అదుపు చేయడానికి పోలీసులు రంగంలోకి దిగి, దీనిని ఒక ‘తీవ్రమైన సంక్షోభ పరిస్థితి’గా ప్రకటించారు.



బెల్‌ఫాస్ట్: ఉత్తర ఐర్లాండ్ రాజధాని బెల్‌ఫాస్ట్‌లో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఒక స్థానిక వ్యక్తిపై సుడాన్ దేశానికి చెందిన శరణార్థి జరిపిన కత్తిపోట్ల దాడి.. మిగతా 2లో

## స్టీల్ ప్లాంట్ యాజమాన్యం బాధ్యతారాహిత్యం,
# కక్కుర్తి వల్ల కార్మికులు ప్రాణాలు కోల్పోయారు

**‘విశాఖలో లోకేష్, పవన్ కళ్యాణ్ తీరు అమానుషం’**

- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో ఇప్పటికే 8 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు
- మరికొందరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు
- 22 మంది చేయాల్సిన పనిని కేవలం 11 మందితో చేయించడం వల్లే ఈ ప్రమాదం జరిగింది



మచిలీపట్నం: విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో కార్మికులు ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయిన సమయంలో, బాధితులను ఓదార్చాల్సిన రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, పవన్ కళ్యాణ్ మానవత్వం మరచి రాజకీయ వ్యాఖ్యలకు దిగారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ మిగతా 2లో

## మోదీ అధ్యక్షతన ఎన్డీఏ నేతల కీలక భేటీ



సుదీర్ఘకాలం ప్రధానిగా కొనసాగిన నెహ్రూ రికార్డును అధిగమించిన మోదీ

ఎన్నికైన ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకుని అరుదైన ఘనత

ప్రజాసేవే సుపరిపాలనకు అసలైన పరీక్ష అని ‘ఎక్స్’లో పేర్కొన్న ప్రధాని

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన భారత మండపంలో ఎన్డీఏ నేతలు మిగతా 2లో

## వాళ్ల ఉత్సాహంగా ఉన్నప్పుడు..
# వారి కోసం పనిచేయొద్దా?

**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ప్రాంతీయ విద్వేషాలు**

- లెజెండరీ డైరెక్టర్ భారతీరాజా మృతి.. తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్!
- జనసేన పెట్టిందే తెలంగాణలో అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.
- తెలంగాణలో తమ పార్టీకి లీడర్స్ ఉన్నారు..కేడర్ ఉందని పేర్కొన్నారు.



జనసేన పెట్టిందే తెలంగాణలో అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.తెలంగాణలో తమ పార్టీకి లీడర్స్ ఉన్నారు..కేడర్ ఉందని పేర్కొన్నారు. మిగతా 2లో

### ఏపీలో తక్కువ జనాభా అయినా
## నిధుల్లో టాప్ 3లో ఏపీ



- తక్కువ జనాభా ఉన్నప్పటికీ కేంద్ర నిధుల వాటాలో ఏపీ దేశంలోనే మూడో స్థానంలో ఉందని వెల్లడి
- ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రానికి రూ.7,700 కోట్లు అందాయన్న కేంద్ర మంత్రి
- అమరావతిలో కేంద్ర ప్రభుత్వ భవనాల నిర్మాణం మూడేళ్లలో పూర్తవుతుందని వెల్లడి

తక్కువ జనాభా ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు పొందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో మిగతా 2లో




### నెహ్రూ కంటే అత్యధిక కాలం
## ప్రధానిగా నరేంద్ర మోదీనే



- దేశంలో ఎన్నికైన ప్రధాన మంత్రుల్లో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన వ్యక్తిగా మోదీ రికార్డు నెలకొల్పడం నవ భారత ఆవిష్కరణకు శుభ సూచికగా ఆరోగ్య మంత్రి సత్యకుమార్ కొనియాడారు.
- ఆయన నాయకత్వంలో దేశంలో పలు రంగాల్లో అనూహ్యమైన, సానుకూలమైన, ప్రజోపయోగకరమైన మార్పులు సంభవించాయని ఓ ప్రకటనలో కొనియాడారు.

మిగతా 2లో

# రెండు వారాల్లో కీలక ప్రకటన: ట్రంప్

ప్రతీకారం తీర్చుకొని తీరుతామని ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. అయితే ఈ ఘటనపై ఇరాన్ ఇంకా స్పందించలేదు. ప్రస్తుతం పశ్చిమాసియా యుద్ధం మరోసారి తీవ్ర స్థాయికి చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. బుధవారం బహ్రెయిన్, కువైట్, జోర్డాన్‌లలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ డ్రోన్, క్షిపణి దాడులు చేసింది. అమెరికా స్థావరాలపై మొత్తం 21పైగా దాడులు చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాలు, నిఘా రాడార్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా గతంలో జరిపిందని దానికి ప్రతిచర్యగా ఈ అటాక్ చేసినట్లు ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ ప్రకటించింది.అయితే డొనాల్ట్ ట్రంప్ సైతం ఈ దాడులపై గుర్రుగా ఉన్నారు. హర్మూజ్ జలసంధి సమీపంలో అమెరికాకు చెందిన అపాచీ హెలికాప్టర్‌ను కూల్చివేసింది. ఇరాన్ అని దానికి ఎట్టిపరిస్థితుల్లో ప్రతీకారం తీర్చుకొని తీరుతామన్నారు. యుద్ధంలో అమెరికా తన అధిపత్యాన్ని కొనసాగిస్తోందని మరో రెండు వారాల్లో ఇరాన్‌పై సంపూర్ణ విజయం ప్రకటిస్తామని పేర్కొన్నారు.

# ఆ పరిస్థితికి సిద్ధంగా ఉండాలి”

ఇకపై అమెరికా మద్దతు ఇచ్చినా.. ఇవ్వకపోయినా ఇరాన్‌పై దాడులు కొనసాగించాలని ఆయన నిర్ణయించినట్లు తెలుస్తోంది. అదే సమయంలో.. మరికొన్ని గంటల్లో ఇరాన్‌పై దాడి చేయబోతున్నామని అమెరికా ముందుగానే ఇజ్రాయెల్‌కు సమాచారం ఇచ్చినట్లు సమాచారం అందుతోంది.శ్చిమాసియా సంక్షోభంపై జరిగిన తాజా కేబినెట్ సమావేశంలో నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేసినట్లు ఇజ్రాయెల్ మీడియా వెల్లడించింది. “అమెరికా మద్దతు లేకుండానే ఇరాన్‌ను ఎదుర్కోవాల్సిన పరిస్థితి రావొచ్చు. ఆయుధాల కొరత, అంతర్జాతీయ ఒత్తిడి, దౌత్యపరమైన ఒంటరితనం వంటి మూల్యాలు చెల్లించాల్సి వచ్చినా.. ఆ పరిస్థితికి సిద్ధంగా ఉండాలి” అని ఆయన కేబినెట్ వర్గాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అయితే అలాంటి పరిస్థితి రావడం తనకు ఇష్టం లేదని.. కానీ అవసరమైతే అందుకు వెనుకాడబోమని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఇదే సమావేశంలో.. అమెరికా-ఇరాన్ డీల్ ప్రతిపాదనలపై ఇజ్రాయెల్ సైన్యాధ్యక్షుడు ఎయాల్ జమీర్ ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం అందుతోంది. ప్రస్తుతం చర్చలో ఉన్న ఏ ఇరాన్ ఒప్పందమైనా.. ఇజ్రాయెల్ భద్రతా ప్రయోజనాలకు అనుకూలంగా కనిపించడం లేదని ఆయన వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది.గత కొంతకాలంగా.. పశ్చిమాసియా ఉద్రిక్తతలు మిత్రదేశాలైన అమెరికా-ఇజ్రాయెల్ మధ్య విబేధాలకు కారణం అవుతున్నాయి.

## ఐర్లాండ్‌లో చెలరేగిన అల్లర్లు: కత్తిపోట్ల ఘటనతో..

నగరంలో భారీ ఎత్తున వలస వ్యతిరేక అల్లర్లకు దారితీసింది. సోషల్ మీడియాలో ఈ దాడికి సంబంధించిన దృశ్యాలు వైరల్ కావడంతో ఆగ్రహోదగ్రులైన స్థానికులు వీధుల్లోకి వచ్చి, వలసదారులను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడ్డారు. పరిస్థితి చేయిదాటిపోవడంతో అల్లర్లను అదుపు చేయడానికి పోలీసులు రంగంలోకి దిగి, దీనిని ఒక ‘తీవ్రమైన సంక్షోభ పరిస్థితి’గా ప్రకటించారు.బెల్‌ఫాస్ట్‌లోని కిన్నైర్డ్ ఎవెన్యూలో సోమవారం రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో ఈ దారుణం జరిగింది. స్టీఫెన్ ఓగిల్వీ (44) అనే స్థానిక వ్యక్తిపై 30 ఏళ్ల సుడాన్ శరణార్థి కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో ఓగిల్వీ ముఖం, మెడ, వీపు, కళ్ల భాగంలో తీవ్రమైన గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆయన ఆస్పత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతడిపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. బుధవారం అతడిని కోర్టులో హాజరుపరచనున్నారు.నడిరోడ్డుపై జరిగిన ఈ భీభత్సానికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో ప్రత్యక్షం కావడంతో ప్రపంచవ్యాప్త రైట్-వింగ్ నేతలు తీవ్రంగా స్పందించారు. బ్రిటీష్ నేత జేమ్స్ రాబిన్సన్ ఈ వీడియోను ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పంచుకుంటూ నిరసనలకు పిలుపునిచ్చారు. ఎలాన్ మస్క్ సైతం ఈ వీడియోను రీపోస్ట్ చేస్తూ, నిరసనలు జరగబోయే ప్రాంతాల వివరాలను పంచుకోవడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది. ముసుగులు ధరించిన నిరసనకారులు శరణార్థుల ఇళ్లపై రాళ్లు, ఇటుకలతో దాడులు చేస్తూ ‘స్థానిక ఇళ్లు స్థానికులకే’ అంటూ గోడలపై నినాదాలు రాశారు.ఈ వలస వ్యతిరేక ప్రదర్శనలు కాస్తా హింసాత్మకంగా మారడంతో బెల్‌ఫాస్ట్ వీధులు రణరంగాన్ని తలపించాయి. నిరసనకారులు వలసదారుల ఇళ్లను, వాహనాలను తగులబెట్టారు. ఒక మిడిల్ ఈస్టర్న్ సూపర్‌మార్కెట్‌కు కూడా నిప్పు పెట్టారు. ప్రాణభయంతో వలసదారులు తమ ఇళ్లను వదిలి పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉత్తర ఐర్లాండ్ న్యాయశాఖ మంత్రి లాంగ్ ఈ హింసాకాండను తీవ్రంగా ఖండిస్తూ, ప్రజలంతా సంయమనంతో మెలగాలని విజ్ఞప్తి చేశారు.

### కదిరి పట్టణంలోని లక్ష్మీ నరసింహ స్వామివారి

# కోనేరు నిర్మాణంలో కోట్లు కొట్టేశారు

చేశారని తప్పుడు బిల్లులు తో నిధులు దుర్వినియోగం చేశారు .6 సంవత్సరాలుగా కోనేరు పనులు పూర్తి చేయకుండా అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై భక్తుల కానుకల రూపంలో వచ్చిన కోట్ల రూపాయలను దోచుకుంటున్నారని ఆరోపణ .ఆలయం చుట్టూ దేవుడి ఆస్తులు కబ్జా అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు దీని కారణంగా ఈ మధ్య వచ్చిన వర్షం నీరు ప్రధాన ఆలయం లోకి చేరింది. సమాచార హక్కు చట్టం క్రింద 10 మంది భక్తులకు వివరాలు అడిగారు, ఇవ్వడం లేదని ఆరోపించారు.దేవుడి నైవేద్యం, ప్రసాదం పంపిణీ విషయంలో కూడా ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే విజిలెన్స్ విచారణ చేపట్టాలని డిమాండ్.త్వరలోనే ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రిని కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.కదిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ సీనియర్ నేత ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి, జనసేన నేత భైరవ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నేతలు నాగేంద్ర ప్రసాద్ మరియు సోమ్లా నాయక్ మాట్లాడుతూ, కదిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయ కోనేరు నిర్మాణం మరియు అభివృద్ధి పనుల్లో భారీ అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు.కోనేరు మరమ్మతుల పేరుతో రెండు దశల్లో దాదాపు రూ. 6 కోట్ల మేర బిల్లులు దోచుకున్నారని వారు ఆరోపించారు. దేవాదాయ శాఖ అధికారులు బినామీ కాంట్రాక్టర్లుగా వ్యవహరిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు.ఆరు నెలల్లో పూర్తి కావాల్సిన కోనేరు పనులు ఆరు సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ ఇప్పటికీ పూర్తికాలేదని పేర్కొన్నారు.

# ప్రమాదం దురదృష్టకరం : బొత్స సత్యనారాయణ

కురసాల కన్నబాబు అన్నారు. కార్మికుల ప్రాణాలతో చంద్రబాబు కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు. స్టీల్‌ప్లాంట్ నుంచి సమర్థులైన అధికారులను బదిలీ చేయడం వల్లనే భారీ ప్రమాదం జరిగిందని, ఇకనైనా సంస్థలో ఉద్యోగుల తొలగింపును ఆపాలని కోరారు. విశాఖ కేజీహెచ్‌లో మృతుల కుటుంబ సభ్యులను మంగళవారం వైఎస్సార్‌సీపీ నేతలు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రమాదంలో దుర్మరణం చెందిన కార్మికుల కుటుంబాలకు ఎల్జీ పాలిమర్స్ తరహాలో రూ.కోటి చొప్పున పరిహారమివ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగమివ్వాలని డిమాండ్ చేశారు. ఆ పరిహారం కోసం వైఎస్సార్‌సీపీ రాజీ లేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రమాద బాధితులను ఓదార్చడానికి, వారికి అండగా నిలబడడానికి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం విశాఖ వస్తున్నారని చెప్పారు.వేర్వేరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను వైఎస్ జగన్ పరామర్శించి, అనంతరం ప్లాంట్ యూనియన్ నేతలతో మాట్లాడతారని మాజీ మంత్రి కురసాల కన్నబాబు చెప్పారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి, కార్మిక నాయకుడు మంత్రి రాజశేఖర్, పార్టీ నేత రవిరెడ్డి పాల్గొన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన భారీ ప్రమాదం అత్యంత దురదృష్టకరం. ఈ దుర్ఘటనలో ఇప్పటికే 8 మంది కార్మికులు దుర్మరణం చెందగా, సెవెన్‌రీహిల్స్ ఆస్పత్రిలో 90 శాతం కాలిన గాయాలతో ఉన్న మరో ముగ్గురి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది.

## ఏపీలో తక్కువ జనాభా అయినా నిధుల్లో టాప్ 3లో ఏపీ

నిలిచిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, రాష్ట్రానికి లభిస్తున్న ప్రత్యేక ప్రయోజనాల వల్లే ఈ స్థాయిలో నిధులు మంజురవుతున్నాయని వివరించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీ+చీ=జు+ూా) కింద ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటి వరకు రూ.7,700 కోట్లు అందాయని పెమ్మసాని వెల్లడించారు. అలాగే, రాష్ట్ర రాజధాని అమరావతిలో కీలక భవనాల నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వ రాబోయే మూడేళ్లలో పూర్తి చేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టులకు అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించగా, నిర్మాణ వ్యయాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించనుందని ఆయన పేర్కొన్నారు.అమరావతి క్యాపిటల్ నిర్మాణం, సెంట్రల్ సెక్రటేరియట్, ఔటర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమని మంత్రి స్పష్టం చేశారు. ఈ అంశాలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏపీ అభివృద్ధిని వేగవంతం చేసే ప్రక్రియలో భాగంగా ఈ నిర్ణయాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నెహ్రూ కంటే అత్యధిక కాలం ప్రధానిగా నరేంద్ర మోదీనే

దేశంలో ఎన్నికైన ప్రధాన మంత్రుల్లో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన వ్యక్తిగా మోదీ రికార్డు నెలకొల్పడం నవ భారత ఆవిష్కరణకు శుభ సూచికగా ఆరోగ్య మంత్రి సత్యకుమార్ కొనియాడారు. ఆయన నాయకత్వంలో దేశంలో పలు రంగాల్లో అనూహ్యమైన, సానుకూలమైన, ప్రజోపయోగకరమైన మార్పులు సంభవించాయని మంగళవారం ఓ ప్రకటనలో కొనియాడారు. ‘2014 లోక్‌సభ ఎన్నికలకు ముందు దేశంలో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులతో నైరాశ్యానికి గురై.. సమర్థ నాయకుడి కోసం ఎదురుచూసిన ప్రజలు.. ఆ ఎన్నికల్లో నరేంద్ర మోదీని స్పష్టమైన మెజారిటీతో గెలిపించారు. వారు తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సమర్థ నాయకత్వం, సుపరిపాలన, సంస్కరణలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పటిష్ఠ అమలు ద్వారా మరో రెండుసార్లు మోదీ ప్రధానిగా ఎన్నిక కావడం విశేషం. వికసిత్ భారత్ లక్ష్యంగా దేశాన్ని నడిపిస్తున్న ప్రధానిని ప్రజలు మరింతగా ఆదరిస్తున్నారు’ అని తెలిపారు.

# అమరావతిలో సీజీపీవోఏ ప్రాజెక్ట్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం.. సీఎం హర్షం

వివరించారు.ఒకే చోట అనేక కేంద్ర కార్యాలయాలు ఉండటంతో పని తీరులో వేగం, సౌలభ్యం పెరుగుతుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సుస్థిరమైన, ఆధునిక ప్రభుత్వ భవనాల ఏర్పాటుకు ఇది మరో కీలక మైలురాయి అని అభివర్ణించారు. ఏపీలో ప్రపంచ స్థాయి ప్రజా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం నుంచి అందుతున్న మద్దతుకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ముఖచిత్రం శరవేగంగా మారుతోంది. రెండేళ్లల్లో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పెద్ద ఎత్తున పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుంచి సీఎం చంద్రబాబు పారిశ్రామిక విధానంలో తన స్టైల్ మార్చారు. గతానికి భిన్నంగా వెళ్లడం మొదలు పెట్టారు. 2014-19 మధ్య కాలంలో నాటి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అవలంభించింది. ఆ స్పీడుతోనే నాడు కొన్ని కీలక పెట్టుబడులు తెచ్చింది. కియా కార్ల కంపెనీని తెచ్చి ఉమ్మడి అనంతపురం జిల్లా.. ప్రత్యేకించి పెనుకొండ ప్రాంతం రూపు రేఖలు మార్చింది. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు కూటమి ప్రభుత్వం అడుగులు వేసింది. దీంట్లో భాగంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి.. భారీ స్థాయిలో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. గత రెండేళ్ల కాలంలో సుమారు 800 కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిని కనబరిచాయి. ప్రస్తుతం రెండేళ్ల కాలంలో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు వివిధ కంపెనీలు ఆసక్తి కనబరిస్తే.. వీటి ద్వారా సుమారు 23 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. వీటిల్లో రూ. 21.64 లక్షల కోట్ల పెట్టుబడులు వివిధ ఎంఓయూల ద్వారానే వస్తున్నాయి. 2025 ఏడాదిలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలతో పాటు... వివిధ వేదికల మీద.. వివిధ సందర్భాల్లో కుదుర్చుకున్న ఒప్పందాలన్నీ కలిపి మొత్తంగా రూ. 21.64 లక్షల కోట్లుగా ఉంటే.. వీటి ద్వారా 21.20 లక్షల ఉద్యోగాలు రానున్నాయి.

రికార్డు స్థాయిలో పెట్టుబడులు... పర్ఫెక్ట్ మానిటరింగ్

“ఆంధ్రప్రదేశ్ ఈజ్ బ్యాక్” అనే నినాదం ఇప్పుడు దేశవ్యాప్తంగా మారుమోగుతోంది. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రం వైపు చూడటానికే భయపడి, పెట్టుబడులు వెనక్కి తీసుకుని పారిపోయిన కంపెనీలు... నేడు ఏపీ వైపు క్యూ కడుతున్నాయి. ఎంఓయూలు కుదుర్చుకోవడం.. ఆ తర్వాత వాటిని పక్కన పెట్టేయడమనేది గతంలో జరిగిన వ్యవహారం. ఆ విధానానికి కూటమి ప్రభుత్వం చెక్ పెట్టింది. ఎంఓయూల విషయంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. కుదుర్చుకున్న ఎంఓయూలను నిరంతరం మానిటర్ చేసేందుకు ఓ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా... కుదిరిన ప్రతి ఒప్పందాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, కంపెనీలు క్షేత్రస్థాయిలోకి వచ్చేలా ప్రభుత్వం చేస్తున్న ‘ఛేజింగ్’ సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, పారిశ్రామిక శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ అంటే ఏమిటో ఏపీ దేశానికి కళ్లకు కట్టినట్టు చూపిస్తోంది. ఫలితంగానే దేశానికి వచ్చిన ఖీణ×ల్లో 25.3 శాతం ఖీణ×లు రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చాయి. పెట్టుబడుల పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం అధికారులకు ప్రత్యేకంగా అప్పగించింది. కేవలం అధికారులుగా కుర్చీలకే పరిమితం కాకుండా... ప్రభుత్వం తరపున మార్కెటింగ్ మేనేజర్లుగా మారి పారిశ్రామికవేత్తల వెంట పడాలి.. వారి సమస్యలను పరిష్కరించి పరిశ్రమలు స్థాపించేలా చూడాలని సీఎం చంద్రబాబు నిరంతరం అధికారులకు నిర్దేశిస్తూ ఉంటారు. ఎంఓయూల అమలుకు మూడు రీజియన్లకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమించడంతో పాటు, జిల్లా కలెక్టర్లకు నిర్దిష్టమైన బాధ్యతలు అప్పగించారు. ఎంఓయూల విషయంలో దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా నిరంతరం ఛేజింగ్ చేస్తుండడం వల్లే వల్లే అతి తక్కువ కాలంలోనే కంపెనీలు సాకారమవుతున్నాయి.

36 రోజుల్లోనే ‘ఆమ్కా’.. గూగుల్ కోసం నిబంధనల మార్పు

పెట్టుబడులు, పరిశ్రమలను గ్రౌండ్ చేసే విషయంలో ప్రభుత్వ వేగానికి, పట్టుదలకు-ూవీజూ ప్రాజెక్టే నిలువెత్తు నిదర్శనం. కేవలం 36 రోజుల్లోనే ఈ ప్రాజెక్టు రాష్ట్రంలో అడుగుపెట్టి పనులు ప్రారంభించింది. ఆమ్కా విషయంలోనే కాదు.. ఇదే వేగంతో... కేంద్ర ప్రభుత్వంతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ, ప్రత్యేక ఫోకస్ పెట్టడం ద్వారా దిగ్గజ సంస్థలన్నీ ఏపీ వైపు చూస్తున్నాయి. ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టును రాష్ట్రానికి తీసుకురావడం కోసం ప్రధాని నరేంద్ర మోదీతో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చర్చించి.. అవసరమైన మేరకు నిబంధనల్లోనే కీలక మార్పులు చేసేందుకు అంగీకరించేలా కేంద్రాన్ని ఒప్పించారు. అలాగే ఆర్సెల్లార్ మిట్టల్ ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా స్లర్రీ పైప్ లైన్ ఏర్పాటు చేసేందుకు కేంద్రాన్ని సీఎం చంద్రబాబు ఒప్పించగలిగారు. ఈ విధంగా ఏపీలో పారిశ్రామికాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిత్యం సంప్రదింపులు జరుపుతూనే ఉంది. తద్వారా ఏపీకి మరిన్ని పెట్టుబడులు వచ్చేందుకు.. కంపెనీలు ఎస్టాబ్లిష్ చేసేందుకు మార్గాన్ని కల్పిస్తోంది. ఏపీకి పొరుగునున్న రాష్ట్రాలను కాదని ఏపీకి కంపెనీలు క్యూ కట్టడం ఆయా రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో పెట్టుబడుల విషయంలో నాయుడు గిరీ అంటూ జాతీయ పత్రికల్లో వచ్చిన కథనాలు ఆయా రాష్ట్రాల్లో చర్చకు దారి తీస్తున్నాయి. రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ తమిళనాడును కాదని ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడంతో తమిళనాడులో జరిగిన చర్చే దీనికి నిదర్శనం.

**ఎంఓయూల సాకారమిలా...**

గతంలో లక్షల కోట్ల ఎంఓయూలు అంటూ ప్రచారం జరిగి.. క్షేత్రస్థాయిలో రూపాయి పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉండేది. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రూ. 21.64 లక్షల కోట్ల మొత్తం ప్రతిపాదిత పెట్టుబడుల్లో గణనీయమైన పురోగతి కన్పిస్తోంది. ఇప్పటికే ప్రాసెస్ లోకి వచ్చిన ఎంఓయూలు 68.02 శాతంగా ఉన్నాయి... డీపీఆర్ సబ్మిషన్ నుంచి గ్రౌండింగ్ దశ వరకు చేరిన ఎంఓయూలు 60.44 శాతంగా ఉంటే... భూ కేటాయింపులు దశను పూర్తి చేసుకున్న ఎంఓయూలు 21.39 శాతంగా ఉన్నాయి. మొత్తం పెట్టుబడుల్లో అతి తక్కువ కాలంలో మిగిలిన 68 శాతానికి పైగా పెట్టుబడులు ఇప్పటికే ప్రాసెస్ లోకి కీలక పరిణామంగా చెప్పవచ్చు. పెట్టుబడులను ఆకర్షించేలా పాలసీలు రూపొందిస్తూ ముందుకు వెళ్తుండడంతో ఏపీపై పారిశ్రామిక వేత్తల్లో నమ్మకం పెరిగింది. అధికారుల్లో జవాబుదారీతనం కూడా పెరగడంతో జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వర్గాల్లో “ఏపీ ఈజ్ బ్యాక్” అనే చర్చ ఇప్పుడు బలంగా వినిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ యువతకు లక్షలాది ఉద్యోగాలు రావడం ఖాయమనే అభిప్రాయం వివిధ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# విశాఖ స్టీల్‌ప్లాంట్ బాధితులపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం

చికిత్సపొందు తున్న బాధితులను బుధవారం వైసీపీ నాయకులతో కలసి పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బాధితులకు కేంద్రమే పరిహారం ప్రకటించగా రాష్ట్రం ఇంకా ప్రకటించలేదని అన్నారు. వైసీపీ హయాంలో బాధితులకు వెంటనే కోటి రూపాయల పరిహారాన్నిఅందించిన విషయాన్ని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం బాధితులకు కోటి ప్రకటించి బాధిత కుటుంబాలకు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించవద్దని తాము అధికారంలో ఉన్నప్పుడు రెండుసార్లు ప్రధానికి లేఖలు రాశామని తెలిపారు. దాని ఫలితంగానే ఉక్కు ప్రైవేటీకరణ ఆగిపోయిందని అన్నారు. కూటమి పాలనలో స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల పరిస్థితి దారుణంగా ఉందని, నాలుగు నెలల జీతాలు చెల్లించలేదని విమర్శించారు. ప్రమాదంలో 9 మంది చనిపోవడం, మరో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండడం బాధాకరమని జగన్ పేర్కొన్నారు.విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ (ఆర్ఐఎన్ఎల్)లో ఇటీవల జరిగిన పేలుడు ప్రమాదంపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.బుధవారం విశాఖలో పర్యటించిన ఆయన.. మృతుల కుటుంబాలను పరామర్శించి, క్షతగాత్రుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జూన్ 8న జరిగిన ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది కార్మికులు మరణించగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు.ఈ ప్రమాదానికి ప్రస్తుత టీడీపి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని జగన్ ఆరోపించారు. భద్రతా ప్రమాణాలు, నిర్వహణ, కార్మిక సంక్షేమాన్ని విస్మరించడం వల్లే ఈ ఘోరం జరిగిందని విమర్శించారు. ద్రవరూప లోహాన్ని తరలిస్తున్నప్పుడు నాణ్యత లోపాలు లేదా కార్యాచరణ సమస్యల వల్ల పేలుడు సంభవించిందని ఆయన పేర్కొన్నారు. బాధితులకు న్యాయం చేయడంలో ప్రభుత్వం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.గత రెండున్నరేళ్లలో ప్లాంట్‌లో కార్మికుల సంఖ్య 28 వేల నుంచి 16 వేలకు తగ్గిపోవడం వల్ల మిగిలిన సిబ్బందిపై తీవ్ర పనిభారం పడిందని జగన్ గుర్తుచేశారు. కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు ఆలస్యమవుతున్నాయని, వాటిని ఉత్పత్తి లక్ష్యాలతో ముడిపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, క్వార్టర్స్ కరెంట్ ఛార్జీలను 50 పైసల నుంచి రూ.8.5కు పెంచి కార్మికులను ఖాళీ చేయించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ప్లాంట్ కోసం ప్రకటించిన రూ.11,440 కోట్ల ప్యాకేజీని ప్లాంట్ నిర్వహణ, భద్రతకు కాకుండా వీఆర్ఎస్, జీఎస్టీ బకాయిలకే వాడేశారని విమర్శించారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బాధితులకు తగిన న్యాయం చేయాలని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్ కార్మికుల పరిస్థితిపై అందరూ ఆలోచించాల్సిన తరుణం వచ్చిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఇక్కడి కార్మికులకు తొలి నుంచి అండగా నిలిచింది వైఎస్సార్‌సీపీనేనని.. ఇప్పుడు కూటమి పాలనలో వాళ్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని అన్నారాయన. బుధవారం సెవెన్‌హిల్స్ ఆస్పత్రిలో విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రమాద బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.స్టీల్ ప్లాంట్ ప్రమాదం బాధాకరం. ప్రమాదంలో 9 మంది చనిపోయారు. గాయపడ్డ ఐదుగురిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. 95 శాతం కాలిన గాయాలతో ఒకరు చికిత్స పొందుతున్నారు అని ఆయన అన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో కార్మికుల పరిస్థితి ఎలా ఉంది?.. కూటమి హయాంలో ఎలా ఉందో గమనించాలి. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వైఎస్సార్‌సీపీ అడ్డుకుంది. ఈ విషయంలో గట్టిగా పోరాటం చేశాం. ప్రైవేటీకరణ వద్దని ప్రధాని మోదీకి రెండు లేఖలు రాశాం.(2021 ఫిబ్రవరి 6, మార్చి 9న రాసిన నాటి లేఖలను ఆయన చదివి వినిపించారు). ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం కూడా చేశాం అని గుర్తు చేశారాయన. మా ప్రభుత్వం దిగిపోయే నాటికి 28 వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. కానీ, ఈ రెండేళ్లలో 10,500 మందిని తొలగించారు. 6,500 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారు. వీఆర్ఎస్ పేరుతో 1,800 మందిపై ఒత్తిడి చేశారు. మొత్తంగా.. స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల సంఖ్యను 16 వేలకు కుదించారు. కూటమి హయాంలో.. స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల పరిస్థితి దారుణంగా ఉంది. నాలుగు నెలల జీతాలు బకాయిలు పెట్టారు. ఉద్యోగుల జీతాలకు ప్రొడక్షన్‌కు లింకు పెట్టారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ఉద్యోగుల క్వార్టర్స్‌లో యూనిట్ విద్యుత్‌కు 50 పైసలే చార్జ్ చేసేవాళ్లం. కూటమి వచ్చాక యూనిట్‌కు రూ.8.50పైసలకు పెంచారు. ఉద్యోగుల్ని క్వార్టర్స్‌ను వదిలిపోయేలా చేశారు. బోనస్, మెడికల్ ఫెసిలిటీస్ ఏం లేవు. ప్యాకేజీ ఇచ్చామని కూటమి పెద్దలు చెబుతున్నారు. అది మెయింటెనెన్స్ కోసం కాదు.. బలవంతంగా బయటకు పంపేందుకు ఇచ్చిన ప్యాకేజీ. ఉద్యోగుల బాగోగుల కోసం ఏ ప్యాకేజీ ఇవ్వలేదు అని వైఎస్ జగన్ అన్నారు.

## స్టీల్ ప్లాంట్ యాజమాన్యం బాధ్యతారాహిత్యం, కక్కుర్తి వల్ల కార్మికులు ప్రాణాలు కోల్పోయారు

కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని తీవ్రంగా ఆక్షేపించారు. యాజమాన్యం నిర్లక్ష్యం, సిబ్బంది కోతలు, కేంద్ర ప్రభుత్వ విధానాలే ప్రమాదానికి కారణమని ఆయన ఆరోపించారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతను విస్మరించి రాజకీయ ప్రచారంలో నిమగ్నమైందని విమర్శించారు. మచిలీపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ధ్వజమెత్తారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో ఇప్పటికే ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. వాస్తవానికి 22 మంది చేయాల్సిన పనిని కేవలం 11 మందితో చేయించడంతో పాటు, గత రెండేళ్లుగా వీఆర్ఎస్ పేరుతో అనుభవజ్ఞులైన కార్మికులను ఇంటికి పంపివేయడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉత్పత్తి సామర్థ్యం పెరిగినా కార్మికుల సంఖ్యను భారీగా తగ్గించడం యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనం. బాధిత కుటుంబాలు శోకసంద్రంలో ఉంటే వారిని ఓదార్చాల్సిన మంత్రులు అహంకారంగా వ్యవహరించడం బాధాకరం. ప్రమాద స్థలానికి వెళ్లిన నారా లోకేష్ కార్మికుల బాధను వినాల్సింది పోయి అనుచిత వ్యాఖ్యలు చేశారు. రూ.25 లక్షల పరిహారం కూడా కొత్తగా ప్రభుత్వం ఇచ్చింది కాదు. గతంలోనే స్టీల్ ప్లాంట్‌లో అమలులో ఉన్న విధానం ప్రకారమే ఆ మొత్తం ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు అదనంగా చేసిన సాయం ఏమిటో చెప్పాలి. అధికారంలో ఉన్నవారు మరింత బాధ్యత, సంయమనంతో వ్యవహరించాలి.వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో మృతుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇచ్చామని కూటమి ప్రభుత్వం చెబుతోంది. కానీ అవి శాశ్వత ఉద్యోగాలు కావు, తాత్కాలిక నియామకాలే. స్టీల్ ప్లాంట్ భవిష్యత్తే అనిశ్చితిలో ఉన్నప్పుడు ఆ ఉద్యోగాల భద్రతపై కూడా సందేహాలున్నాయి. మృతుల కుటుంబాలకు ఇస్తున్న రూ.25 లక్షల పరిహారం కూడా కొత్తగా ప్రభుత్వం ప్రకటించింది కాదు. స్టీల్ ప్లాంట్‌లో ఇప్పటికే అమలులో ఉన్న సంప్రదాయం, వేజ్ అగ్రిమెంట్ ప్రకారమే ఆ మొత్తం అందిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అదనంగా చేసిన సాయం ఏమిటో చెప్పాలి. ప్రమాదం తర్వాత మంత్రులు విశాఖ స్టీల్ ప్లాంట్‌కు వెళ్లడం మంచిదే. అయితే బాధితులను పరామర్శించే సమయంలో హుందాగా, బాధ్యతతో వ్యవహరిం చాల్సిన అవసరం ఉంది. అక్కడికి వెళ్లి వైఎస్ జగన్ గురించి వ్యాఖ్యలు చేయడం సరికాదు. కేంద్ర మంత్రి మాత్రం వెంటనే విశాఖకు చేరుకున్నారు. ఇలాంటి విషాద సమయం లో రాజకీ య వ్యాఖ్యలకు బదులుగా బాధిత కుటుంబాలకు అండగా నిలవడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై పవన్ కళ్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయి. వైఎస్ జగన్ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరిం చేందుకు ప్రయత్నించారని చెప్పడం పూర్తిగా తప్పుదోవ పట్టించే ప్రచారం. పచ్చి దగాకోరు మాటలే. 2020లో వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. కార్మికుల ఉద్యమం, ప్రజా వ్యతిరేకత కారణంగానే ఆ నిర్ణయం అమలుకాలేదు.

# వాళ్ల ఉత్సాహంగా ఉన్నప్పుడు.. వారి కోసం పనిచేయొద్దా?

ఈ పరిణామాల మధ్య కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. దేశంలో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలపై చర్చించేందుకు ఆ పార్టీ హైకమాండ్ అత్యవసర సమావేశానికి పిలుపునిచ్చింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌లు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులందరూ గురువారం ఢిల్లీలోని ఇందిరాభవన్‌లో జరిగే సమావేశానికి హాజరుకానున్నారు. వారందరినీ ఆహ్వానిస్తూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ లేఖలు రాశారు. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం జరగనుంది. జూన్ 8న జరిగిన ఇండియా కూటమి సమావేశంలో అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. ఆ పరిణామాలు జరిగిన కొన్నిరోజులకే కాంగ్రెస్ ఈ అంతర్గత భేటీని నిర్వహంచనుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. లోక్‌సభలో నియోజకవర్గాల పునర్విభజన బిల్లును ప్రతిపక్షాలు ఐక్యంగా ఎదుర్కొని ఓడిపోయేలా చేశాయి. ఆ విజయాన్ని గత సమావేశంలో ఖర్గే అభినందించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష కూటమికి ఎదురుదెబ్బలు తగిలాయి. వాటి నుంచి కోలుకుని, మోదీ ప్రభుత్వాన్ని గట్టిగా ఎదుర్కొనేందుకు సరికొత్త ప్రణాళికను ఖర్గే రేపటి సమావేశంలో రాష్ట్రాల నేతలకు వివరించనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన ఏఐసీసీ అత్యవసరంగా సమావేశమవుతోంది. జూన్ 11న ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఉదయం 11.30 గంటలకు ఈ సమావేశం జరుగనుంది. పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌చార్జులు, పీసీసీ అధ్యక్షులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరుకావాలని పార్టీ అధిష్ఠానం ఆదేశించింది. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు.ఏఐసీసీ అత్యవసర సమావేశం ప్రధాన ఎజెండా ఏమిటనేది పార్టీ అధిష్ఠానం ఆ సర్క్యులర్‌లో పేర్కొనలేదు. అయితే మధ్యప్రదేశ్‌లో మీనాక్షి నటరాజన్ రాజ్యసభ్య నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తోసిపుచ్చిన అంశం ప్రధానంగా ఈ సమావేశంలో చర్చకు రానుందని, దీనికి సంబంధించి భవిష్యత్ కార్యచరణపై సమావేశంలో చర్చించను న్నారని తెలుస్తోంది.మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించడంతో కాంగ్రెస్ ప్రతినిధి బృందం ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు బుధవారంనాడు కలిసి ఫిర్యాదు చేసింది. తక్షణం చర్యలు తీసుకోవాలని కోరింది. ఇది ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్యని ఆరోపించింది. దీనిపై న్యాయపోరాటానికి కూడా కాంగ్రెస్ సిద్ధమవుతోంది. మరోవైపు మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో రాజ్యసభ ఎన్నికల్లో మూడో అభ్యర్థిగా నిలబెట్టిన మహేశ్ కావత్ విజయంపై బీజేపీ ధీమాగా ఉంది.

# మోదీ అధ్యక్షతన ఎన్డీఏ నేతల కీలక భేటీ

సమావేశమయ్యారు. నరేంద్ర మోదీ ప్రభుత్వానికి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ సమావేశం జరుపుతున్నారు.అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన రికార్డును సొంతం చేసుకున్న మోదీని ఎన్డీఏ నేతలు సత్కరించారు. మోదీని అభినందిస్తూ ఎన్డీఏ తీర్మానం చేసింది. ఈ సమావేశంలో పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు.ఎన్‌డీఏలోని కీలక నేతలు భారత్ మండపానికి చేరుకుని సమావేశంలో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ హాజరయ్యారు.అలాగే, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి, బిహార్ ముఖ్యమంత్రి సమ్రాట్ చౌధరి కూడా సమావేశంలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి భవిష్యత్ వ్యూహం, రాజకీయ అజెండాపై ఈ సమావేశంలో చర్చ జరిగే అవకాశం ఉంది.కాగా, 2014 మే 26న తొలిసారి పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రధాని మోదీ, ఇప్పుడు ప్రభుత్వ అధినేతగా వరుసగా 4,399 రోజులు పని చేశారు. ఎన్నికైన ప్రభుత్వ అధినేతగా జవహర్‌లాల్ నెహ్రూ పదవీకాలాన్ని అధిగమించారు. అయితే నెహ్రూ 1947 నుంచి 1964లో మరణించే వరకు ప్రధానిగా కొనసాగారు. కానీ ఈ పోలిక ప్రత్యేకంగా తొలి లోక్‌సభ ఎన్నికల తర్వాతి కాలానికి మాత్రమే సంబంధించింది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన భారత మండపంలో ఎన్డీఏ నేతలు సమావేశమయ్యారు. నరేంద్ర మోదీ ప్రభుత్వానికి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ సమావేశం జరుపుతున్నారు. అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన రికార్డును సొంతం చేసుకున్న మోదీని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం మేడిగడ్డ ప్రాజెక్టు పునరుద్ధరణకై జరుగుతున్న పరీక్షల పనులను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. 2014 కంటే ముందే కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును 38 వేల కోట్లతో చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే దాదాపు 11 వేల కోట్ల రూపాయల పనులు పూర్తి కాగా దాదాపు 30 శాతం పని జరిగిందని తెలిపారు. 2014 తరువాత ఏర్పడిన ప్రభుత్వం కావాలనే ప్రాజెక్టు డిజైన్ మార్పు చేసి మేడిగడ్డ ప్రాజెక్ట్ రూపకల్పన చేసినట్లు తెలిపారు. 16.50 లక్షలు ఎకరాలకు సాగునీరు అందించేందుకు చేపట్టిన ప్రాజెక్టు పనులు కావాలనే గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చేయడం వల్ల ఇబ్బంది కలిగిందని, తప్పుడు నిర్ణయాలతో ప్రాజెక్టుకు కాలయాపన చేశారని తెలిపారు. దాదాపు 1,45,000 కోట్లతో మేడిగడ్డ బ్యారేజీ పనులు చేపట్టారని బ్యారేజీ లోపభూయిష్టమైన నిర్మాణం వల్ల కుంగడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టు కుంగడానికి గల కారణాలను లోతుగా విశేషణ చేసేందుకు సీడబ్ల్యూసీ, ఎన్డిఎస్ఏ వంటి ప్రతిష్టాత్మకమైన అనుభవం కలిగిన సంస్థలచే పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. లోప భూయిష్టంగా నిర్మాణం ఉందని అంచనాలు తయారు చేశారని సాంకేతికంగా అత్యంత పకడ్బందీ పరీక్షలు నిర్వహించి ప్రాజెక్టు వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎలాంటి రాజకీయ దురుద్దేశ్యం లేదని తెలిపారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీ మరమ్మతులు పనులు చేపట్టినట్లు తెలిపారు.

# నిజ స్వరూపం

నాకు అందరూ ఉన్నారులే
అనుకొని ఎంతో గర్వపడ్డాను
కానీ నాకు కష్టాలు వచ్చినప్పుడు
అసలు నిజం తెలిసిపోతుందిలే
బంధాలు లేవు
బంధువులు కారు
స్నేహితులు రారు
ఆత్మీయులు నిలబడరు
నానీడ తప్ప ఎవరూ లేరని
డబ్బు అనే ఒక చిన్నదిగా ఉన్న
రంగు కాగితం అనేది
మనిషిలో ఉండేటటువంటి
అన్ని రంగుల్ని బయటకు తీస్తుంది
డబ్బు ఇద్దరు మనుషుల్ని
విడదీస్తుంది అంటారు
అది తప్పు డబ్బు అనేది
మనుషుల నిజస్వరూపాన్ని
అలా బయట పెడుతుంది
డబ్బుకి ప్రాణం లేదు
కానీ ప్రాణమున్న మనుషుల్ని
ఎటువైపైనా నడిపించగలదు
దేహమైనా దాహమైనా ద్రోహమైనా
డబ్బుకి లోకం దాసోహం.

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385



## కావలి తహసీల్దార్ శ్రావణ్ కుమార్ సేవలకు ప్రజల ప్రశంసలు....

ప్రజల కోసం రాత్రి 8 గంటల వరకూ సేవలు.. కావలి తహసీల్దార్ శ్రావణ్ కుమార్‌కు ప్రశంసల వెల్లువ



**కావలి : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్ :** కావలి నియోజకవర్గంలోని తహసీల్దార్ కార్యాలయాల పనితీరును పరిశీలిస్తే, కావలి తహసీల్దార్ శ్రీ శ్రావణ్ కుమార్ ప్రజల కోసం చూపుతున్న అంకితభావం ప్రత్యేకంగా కనిపిస్తోంది. సాధారణంగా బోగోలు, అల్లూరు, దగదర్తి తదితర తహసీల్దార్ కార్యాలయాలు సాయంత్రం 5 గంటలకే మూసివేస్తుండగా, కావలి తహసీల్దార్ కార్యాలయం మాత్రం రాత్రి 8 గంటలు దాటినా ప్రజలకు సేవలు అందిస్తూనే ఉంటుంది. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే సంకల్పంతో తహసీల్దార్ శ్రావణ్ కుమార్ నిరంతరం శ్రమిస్తూ, కార్యాలయంలో ఎక్కువ సమయం అందుబాటులో ఉంటున్నారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఆయన తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు

## ప్రతాప్ రెడ్డిపై దూషణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి..

అల్లూరు పోలీసులకు వైఎస్సార్సీపీ ఫిర్యాదు



**అల్లూరు : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్ :** అల్లూరు మాజీ శ్యాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పత్రికా సమావేశం మరియు సోషల్ మీడియా వేదికగా అత్యంత అసభ్యకరంగా దూషించిన టీడీపీ నేతలపై... మరియు ఈ చర్యలకు వెనకుండి ఆద్యం పోస్తున్న ఎమ్మెల్యే కావ్యా క్రిష్ణారెడ్డి గారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అల్లూరు పోలీస్ స్టేషన్ లో అల్లూరు మండల వైస్సార్సీపీ నాయకులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకులు దండా కృష్ణా రెడ్డి, నీలం సాయికుమార్, బీద రమేష్, ఉస్మాన్, మేడ మాధవ్, శ్రీహరి, ప్రతాప్, పాండురంగ రెడ్డి, శివ,మధు, సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ రంగంలో ప్రైవేటీకరణ ఆపాలి...... సి.ఐ.టి.యు





మున్సిపల్ రంగంలో ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం రోజు గూడూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట పారిశుధ్య కార్మికులు నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ 14 కీలక విభాగాలను పి.పి.పి పద్ధతిలో ప్రైవేటీకరించాలని, రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడం సరిగా లేదని,మున్సిపాలిటీలలో జరిగే లోపాలను సరిదిద్ది,ప్రభుత్వపరంగా పౌర సేవలు నిర్వహించాలి గాని, ఈ విధులను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం వల్ల దశాబ్దాల తరబడి ప్రజారోగ్యం-పర్యావరణం-పరిరక్షణకు-ఎండలు-వానలు-వరదలు- తుఫానులు-కరోనా-వంటి ప్రకృతి వైపరీత్యాలతో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పని చేస్తున్న మున్సిపల్ కార్మికులకు తీవ్రం నష్టం చేకూరుస్తూ ఉందని,అంతేగాక ప్రజలు పట్టణ ప్రజానీకానికి ప్రభుత్వం పట్ల అసంతృప్తి పెరగడానికి దారితీస్తుందని, కనుక ప్రభుత్వం ప్రైవేటీకరణ విషయంలో పునరాలోచించి ప్రజా అనుకూలమైన విదానం తీసుకురావాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం గూడూరు ఇన్ ఛార్జ్ కమిషనర్ డి.సోమశేఖర్ కి నాయకులు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ధారా కోటేశ్వరరావు, గూడూరు సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య మున్సిపల్ సంఘ సహాయ కార్యదర్శి జి.మని, భూలోక మురళి నాయకులు బి. అనిల్, యస్.సుబ్రహ్మణ్యం, ఆర్.ఆనంద్, జి.మేరీ,పి.బి. పెంచలమ్మ,కె.పద్మమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకంలో డ్రైనేజీ మేస్త్రిగా విధుల కేటాయింపు



**నెల్లూరు సిటీ.. జూన్ 11/(విజ్ఞాన్ ప్రతి నిధి ):** నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో గ్యాంగ్ కూలిగా విధులు నిర్వహిస్తూ మరణించిన షేక్ జిలాని కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే దిశగా కారుణ్య నియామకం ద్వారా ఆయన కుమారుడు షేక్ అలీమ్ కు డ్రైనేజీ మేస్త్రిగా విధులను కేటాయిస్తూ కమిషనర్ వై.ఓ నందన్ ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేషన్ కార్యాలయం కమిషనర్ ఛాంబర్ లో గురువారం కారుణ్య నియామకం పత్రాలను షేక్ అలీమ్ కమిషనర్ నుంచి అందుకున్నారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ ప్రదర్శిస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కమిషనర్ సూచించారు...

## మున్సిపాలిటీలో కలిపినా అభివృద్ధి ఎక్కడ..

# చౌదరిపాళెం గ్రామస్థుల ఆవేదన

అటు పంచాయితీ కాదు.. ఇటు మున్సిపాలిటీ పట్టించుకోదు చౌదరిపాళెం ప్రజల గోడు



**కావలి : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్ :** కావలి మండలంలోని చౌదరిపాళెం గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేసినప్పటి నుంచి గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం పంచాయితీ పరిధిలో ఉందా, మున్సిపాలిటీ పరిధిలో ఉందా అనే విషయంలో స్పష్టత లేకపోవడంతో చిన్న చిన్న సమస్యల పరిష్కారం కోసం కూడా కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని వాపోతున్నారు.గ్రామంలో ఏదైనా అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య సమస్యలు లేదా ఇతర ప్రజా అవసరాల గురించి అధికారులను సంప్రదిస్తే, “మీది మున్సిపాలిటీ పరిధిలో ఉంది” అని చెబుతున్నారని గ్రామస్థులు అంటున్నారు. అయితే మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చిన తర్వాత కూడా గ్రామంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని వారు ఆరోపిస్తున్నారు.ప్రత్యేకంగా గ్రామ చెరువు పరిసర ప్రాంతాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని, చెరువు చుట్టూ భారీగా గడ్డి, కలుపు మొక్కలు పెరిగిపోయినా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన విషయంలో సంబంధిత అధికారులు స్పందించి గ్రామ సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.గ్రామ ప్రజలకు స్పష్టమైన పరిపాలన అందించి, చౌదరిపాళెం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తుమ్మలపెంట గ్రామానికి చెందిన పామంజి గోవిందుకు వైద్య సహాయం మంజూరు....

- రూ.1,60,102.. ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి: విజ్ఞాన్ దినపత్రిక న్యూస్ :** ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ప్రాధాన్యం అని మరోసారి చాటిచెప్పారు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి. ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చేయూత అందిస్తూ వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నారు.. కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామానికి చెందిన పామంజి గోవిందు వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అవసరమని తెలుసుకున్న ఎమ్మెల్యే,గుంటూరులోని అంజలి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుల సూచనల మేరకు రూ.1,60,102 విలువైన ఎల్.ఓ.సి (ఎల్ఓసి) చెక్కును మంజూరు చేసి అందజేశారు.కావలి ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. డబ్బుల లేమి కారణంగా ఎవరూ వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని, అర్హులైన వారు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే చొరవతో వైద్య సహాయం అందడంతో పామంజి గోవిందు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## గూడల ఆదెమ్మకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నివాళి..



**కావలి: విజ్ఞాన్ దినపత్రిక న్యూస్ :** కావలి పట్టణం పాతూరు ఈతముక్కల వారి వీధిలోని స్వగృహంలో నిర్వహించిన గూడల ఆదెమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదెమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, ఆదెమ్మ మరణం పట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు మరియు బంధువులు పాల్గొన్నారు.

## ఆంధ్ర జ్యోతి సీనియర్ జర్నలిస్ట్ అబ్దుల్ నవీద్ కి రామచంద్ర రావు స్మారక అవార్డు ప్రధానం



**కావలి విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ :** కావలి రోటరి క్లబ్ ఆధ్వర్యంలో..కావలిలో డాక్టర్ ఎం.మాధవ రెడ్డి హాస్పిటల్ నందు.. లోకం పోకడ పక్ష పత్రిక వ్యవ స్థాపకులు, స్వర్గీయ ఆర్. రామచంద్ర రావు స్మారక అవార్డు కు ఆంధ్ర జ్యోతి డైలీ పేపర్ సీనియర్ జర్నలిస్ట్ ఎస్.కె అబ్దుల్ నవీద్ ఎన్నికయిన సంధర్భముగ, స్వచ్చంద సంస్థల ఆధ్వర్యంలో.... ప్రేమ పూర్వకముగ, ఆత్మీయంగ కలుసుకొని దుస్సాలువ గులాబీ మాలతో ఘనంగ, సత్కరించి శుభాకాంక్షలు, శుభాభినందనలుతెలియ చేయడం జరిగింది...పై కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు ఎస్.కె బాష, మీకోసం సేవా సంస్ట అధ్యక్షులు రాయపాటి దిలీప్ కుమార్ ప్రసం గిస్తు... నవీద్ సుధీర్ఘ కాలం ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ గ బాధ్యతలు నిరహిస్తూ వివాద రహితులుగ.ప్రేమాభిమానులుగ ఉన్నారని ఈ అవార్డు స్వీకరించడం చాలా సంతోషకరవిషయమమని, పత్రిక రంగం లోఅంకిత భావంతో విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందాలని కోరారు పై కార్యక్రమం లో...విశ్రాంత ఉప తాసీల్దార్ మొఘల్ శిరాజ్ బేగ్, టైమ్ టు హెల్ప్ నందిపాటి రమేష్, గుడ్ మెన్ బ్రాహ్మయ్య, లోకసత్త, మాల కొండారెడ్డి, దేవరకొండ విజయ్, ఘంటసాల రామచంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బాలసదన్లో అనాధ చిన్నారుల నడుమ కుందన్ జన్మదిన వేడుకలు

కుందన్ జన్మదిన వేడుకలు స్ఫూర్తిదాయకం : జీపీఎండబ్ల్యూఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు



గూడూరు : సీనియర్ పాత్రికేయులు కిషోర్ కుమారుడు కుందన్ జన్మదిన వేడుకలను గురువారం గూడూరు రెండవ పట్టణంలోని బాలసదన్ లో అనాధ పిల్లల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలసదన్ లో కిషోర్, సౌజన్య దంపతులు కుందన్ చేతులమీదుగా కేక్ కట్ చేసి అనాధ పిల్లల నడుమ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వాహించారు. అలాగే బాలసదన్ లోని అనాధ బాలికలకు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ వేడుకలకు హాజరైన గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ జమాలుల్లా, ఉడతా శరత్ కుమార్ లు మాట్లాడుతూ అనేక మంది తల్లి దండ్రులు తమ పిల్లల జన్మదిన వేడుకలను ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తుంటారన్నారు. కానీ కిషోర్ తన కుమారుడు కుందన్ జన్మదిన వేడుకలను బాలసదన్లో అనాధ పిల్లల నడుమ నిరాడంబరంగా నిర్వహించడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లల జన్మదిన వేడుకలను అనాధశ్రమాలలో, వృద్ధాశ్రమాలలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇంటిల్లిపాది ఈ వేడుకలలో పాల్గొనాలన్నారు. పదిమందికి సహాయం చేశామనే సంతృప్తి కలుగుతుందన్నారు. ఆ ఆనందం, అనుభూతి కోట్ల రూపాయల సంపాదన కంటే విలువైందన్నారు. సేవా భావం కలిగిన వారు మాత్రమే ఆ ఆనందాన్ని ఆస్వాదించగలరన్నారు. కిషోర్, సౌజన్య దంపతుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీపీఎండబ్ల్యూ కార్యవర్గ సభ్యులు చిట్టేటి నిరంజన్ కుమార్, కిషోర్, సౌజన్య, కుందన్, దక్షిత, బాలసదన్ సిబ్బంది, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# మన గూడూరు - మన సునీల్



గూడూరు నియోజకవర్గం: గూడూరు పట్టణం :- ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన శాసన సభ్యులు వారిని పిల్లలు కలసి మేము ఇందిరమ్మ కాలనీ నందు నివాసం ఉంటున్నామని మాకు ఆధార్ కార్డులు లేవని తెలుపుగా వెంటనే వారి వివరాలు తెలుసుకుని స్థానిక నాయకులుకు తెలిపి వారికుటుంభ సభ్యులను కలసి వివరాలు సేకరించి క్యాంప్ కార్యాలయానికి తెలపుతారని, మీకు ఆధార్ లు చేయిస్తామని పిల్లలకు తెలిపిన....

**డాక్టర్ శ్రీ పాశిం సునీల్ కుమార్ గారు**
**శాసన సభ్యులు మరియు**
**టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

## ఆంధ్ర జ్యోతి సీనియర్ జర్నలిస్ట్ అబ్దుల్ నవీద్ గారికి రామచంద్ర రావు స్మారక అవార్డు ప్రధానం



**కావలి : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్ :** శ్రీకావలి రోటరి క్లబ్ ఆధ్వర్యంలో..కావలిలో డాక్టర్ వీ.మాధవ రెడ్డి హాస్పిటల్ నందు.. లోకం పోకడ పక్ష పత్రిక వ్యవ స్థాపకులు, స్వర్గీయ =. రామచంద్ర రావు స్మారక అవార్డు కు ఆంధ్ర జ్యోతి డైలీ పేపర్ సీనియర్ జర్నలిస్ట్ ఖాఖ అబ్దుల్ నవీద్ ఎన్నికయిన సంధర్భముగ, స్వచ్చంద సంస్థల ఆధ్వర్యంలో.... ప్రేమ పూర్వకముగ, ఆత్మీయంగ కలుసుకొని దుస్సాలువ గులాబీ మాలతో ఘనంగ, సత్కరించి శుభాకాంక్షలు, శుభాభినందనలుతెలియ చేయడం జరిగింది...పై కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు ఖాఖ. బాష, మీకోసం సేవా సంస్ట అధ్యక్షులు రాయపాటి దిలీప్ కుమార్ ప్రసం గిస్తు... నవీద్ సుధీర్ఘ కాలం ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ గ బాధ్యతలు నిరహిస్తూ వివాద రహితులుగ.ప్రేమాభిమానులుగ ఉన్నారని ఈ అవార్డు స్వీకరించడం చాలా సంతోషకరవిషయమమని, పత్రిక రంగం లోఅంకిత భావంతో విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందాలని కోరారు పై కార్యక్రమం లో...విశ్రాంత ఉప తాసీల్దార్ మొఘల్ శిరాజ్ బేగ్, టైమ్ టు హెల్ప్ నందిపాటి రమేష్, గుడ్ మెన్ ఖా. బ్రాహ్మయ్య, లోకసత్త వీ. మాల కొండారెడ్డి, దేవరకొండ విజయ్, ఘంటసాల రామచంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్...

ఎమ్మెల్యే బి. ఎన్. విజయ్ కుమార్...





**ఒంగోలు జూన్ 11 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో :** ఒంగోలులో మంగమూరు రోడ్డు మర్రిచెట్టు దగ్గర సంతనూతలపాడు ఎమ్మెల్యే కార్యాలయంలో శాసనసభ్యులు బి. ఎన్. విజయ్ కుమార్ ప్రజా దర్బార్‌ను నిర్వహించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించడమే ఈ దర్బార్ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుండి మొత్తం 60 అర్జీలు అందాయి. ప్రతి ఒక్కరి అర్జీని స్వయంగా స్వీకరించిన ఎమ్మెల్యే వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ అనుమతులు, రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు వంటి అంశాలకు సంబంధించిన అర్జీలు అధికంగా రావడంతో, వెంటనే రెవెన్యూ అధికారులతో చర్చించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టారు.ఇతర విభాగాలకు సంబంధించిన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులకు సూచనలు ఇవ్వగా, ఎక్కువశాతం సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం చేశారు. ప్రజా సమస్యలను సాంకేతిక,ఆర్థికపరంగా పరిశీలించి వేగంగా పరిష్కరించేందుకు పని చేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి బహిరంగ సభ ఏర్పాట్లలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు...



**కందుకూరు జూన్ 11 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా,రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం, పేరిట తిరుపతి సమీపంలోని దామినేడు వద్ద రేపు 12-06-26 ఉదయం 10 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ , బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పాల్గొంటారు.ఈ సందర్భంగా, పార్టీ ఆదేశాలతో ఈరోజు దామినేడు వద్ద బహిరంగసభ ఏర్పాట్లను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పర్యవేక్షించారు. అనంతరం పుంగనూరులో, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి తో కలిసి,పార్టీ ముఖ్య నేతలతో ఇంటూరి నాగేశ్వరరావు సమావేశమయ్యారు.బహిరంగ సభకు పుంగనూరు నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లేలా నేతలతో చర్చించారు.పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, గ్రామస్థాయి నేతలు సమన్వయంతో పనిచేసే, సభకు భారీగా తరలివచ్చేలా పనిచేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు.

## పేర్నమిట్ట నుండి ఎన్ హెచ్ 5 పెద్దకొత్తపల్లి వరకు రూ. 4 కోట్లతో తారు రోడ్డు శంకుస్థాపన లో పాల్గొన్న...

ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్...



సంతనూతలపాడు మండలం,పెర్నమిట్టలో సుబ్బయ్య హై స్కూల్ గ్రౌండ్ దగ్గర పెర్ణమిట్ట నుండి చీఎ5(పెద్ద కొత్తపల్లి) వరకు 4 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న తారు రోడ్డుకు శంకుస్థాపన చేసిన సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి. ఎన్. విజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం పెర్నమిట్ట నుండి పెద్ద కొత్తపల్లి వరకు తారు రోడ్డు నిర్మిస్తాము అన్నా మాట ప్రకారం రోడ్డు వేస్తున్నాము అని అన్నారు. ఈ రోడ్డు వలన రైతులు రాకపోకలు ఇబ్బందులు లేకుండా ఉంటాయి.రోడ్డు వేస్తునందుకు పెర్నమిట్ట, పెద్ద కొత్తపల్లి గ్రామ ప్రజలు ఎమ్మెల్యే విజయ్ కుమార్ కి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్దిపాడు మండలం సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు పి ఎస్ ఆర్, ఆర్ అండ్ బి ఈ ఈ నాయక్ ,మరియు పెర్నమిట్ట, పెద్ద కొత్తపల్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ని మర్యాదపూర్వకంగా కలిసిన దళిత సేవా ఫౌండేషన్ సభ్యులు...



**మార్కాపురం జూన్ 11 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో :** దళిత సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు చింతలపాలెం యలమందబాబు దళిత సేవా ఫౌండేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ కాశింషా అన్న, మార్కాపురం నియోజకవర్గం దళిత సేవా పౌండేషన్ కన్వీనర్ ఎస్. మన్సూర్ అన్న, ప్రకాశం జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ దాసరి కృష్ణ తమ్ముడు , దళిత సేవా ఫౌండేషన్ ప్రకాశం జిల్లా కార్యదర్శి గుంజా శ్రీదేవి అక్క, సలహాదారులు జంద్రాజుపల్లి ఇజ్రాయేలు అంకుల్,దళిత సేవా ఫౌండేషన్ సభ్యులు షైక్ నన్నే సాహెబ్, షేక్ మస్తాన్, షేక్ ఖాన్ ల తో కలిసి మార్కాపురం జిల్లా సంయుక్త కలెక్టర్ మరియు జిల్లా అదనపు మెజిస్ట్రేట్ పులి శ్రీనివాసులు ని మర్యాదపూర్వకం గా కలిశాను.దళిత సేవా ఫౌండేషన్ పాలకవర్గం అందరం కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించాము.దళిత సేవా ఫౌండేషన్ కార్యచరణ గురించి వివరించగా మంచి పని నా వంతుగా ఎప్పుడు సపోర్ట్ గా ఉంటానని జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు తెలియజేశారు.

## రొట్టెల పండుగ ఏర్పాట్లపై మంత్రి నారాయణ సమీక్ష

ఈనెల 26 నుంచి ఐదు రోజుల పాటు నెల్లూరు రోటీ ఫెస్టివల్..

రొట్టెల పండుగ ఏర్పాట్లపై మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజీజ్ ముమ్మర కసరత్తు.

నెల్లూరు బారాషాహిద్ దర్గా రొట్టెల పండుగకు 10 కోట్లు.

జూన్ 24 లోగా పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశం

దర్గా వద్ద అధికారులతో సమీక్ష

గత ప్రభుత్వంలో నిర్వహణ అట్టర్ ప్లాప్.

ఈసారి రొట్టెల పండుగను అంగరంగ వైభవంగా జరిపిస్తాం: మంత్రి నారాయణ





415 సంవత్సరాల చారిత్రక ప్రాశస్త్యం కలిగి, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన బారాషాహిద్ దర్గా రొట్టెల పండుగ ఏర్పాట్లను నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్,అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పరిశీలించారు. అనంతరం దర్గా ప్రాంగణంలో మంత్రి ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 26 నుంచి ఐదు రోజుల పాటు జరగనున్న ఈ రోటీ ఫెస్టివల్‌కు దేశ, విదేశాల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, దర్గా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం, వక్ఫ్ బోర్డు, మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో కలిపి మొత్తం 10 కోట్లతో పనులు చేపడుతున్నట్లు మంత్రి ప్రకటించారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్ ఆధ్వర్యంలో డిజైన్లు ఫైనలైజ్ అయి, ఇప్పటికే టెండర్లు కూడా పూర్తయిన పనులను అత్యంత నాణ్యతతో, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రొట్టెల పండుగకు 2014లో 4 లక్షలుగా ఉన్న భక్తుల సంఖ్య 2019 నాటికి 14 లక్షలకు చేరిందన్నారు. రొట్టెల పండుగను ఈ ఏడాది అంగరంగ వైభవంగా జరిపిస్తామని మంత్రి తెలిపారు. జూన్ 24వ తేదీలోపు ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని డెడ్‌లైన్ విధించారు. ఎక్కడా తాగునీటి కొరత రాకుండా చూడాలని, మొబైల్ టాయిలెట్లతో పాటు శౌచాలయాలను నిరంతరం శుభ్రం చేస్తూ శానిటేషన్ పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా పుణ్యస్నానాలు ఆచరించే ఘాట్ల వద్ద నాచు, పురుగులు లేకుండా తెల్లటి బట్టలతో క్లీన్ చేసే విధానాన్ని కొనసాగించాలని, మహిళలకు, పురుషులకు విడివిడిగా స్నానాల గదులు, కొళాయిలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షలో నగర మేయర్ సుజాతా అశోక్, కార్పొరేషన్ కమిషనర్ నందన్, ఏఎస్పీ దీక్ష, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మరియు వివిధ శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు..

## అహోబిలం క్షేత్రములో ఘనంగా ఏకాదశి ఉత్సవం



ఆళ్లగడ్డ,జూన్,11, : దేశంలో ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలం శ్రీ ప్రహ్లాద వరద సన్నిధిలో గురువారం అధిక జ్యేష్ఠ మాసం లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. బహుళ ఏకాదశి సందర్భంగా శ్రీ ప్రహ్లాద వరద స్వామి,శ్రీదేవి,భూదేవీ అమ్మవార్ల ఉత్సవాలకు ఆలయ ప్రధాన అర్చకులు కీడాశీబి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు ఏకాదశి విశేష పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అహోబిలం దేవస్థానం సి.ఏ.ఓ పార్థ సారథి, ఆలయ మణి యార్ సౌమ్య నారాయణ ,ఆలయ సిబ్బందితో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డ,జూన్,11, : ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రథమ కర్తవ్యమని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక మరియు అభివృద్ధి సంబంధిత సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు అందజేశారు. ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే ప్రతి అర్జీని పరిశీలించి, సమస్యలను ఓర్పుగా విన్నారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని కూడా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియా ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియామాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండటం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని, నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆళ్లగడ్డ ప్రాంతము నుండి ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## యూరప్‌లో భారత్ కొత్త గేమ్ ప్లాన్..

## భారత ప్రధాని మోదీ తొలిసారి స్లోవేకియా పర్యటన.. ఎందుకింత ప్రాధాన్యత..?



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూన్ 13 నుంచి 18 వరకు ఫ్రాన్స్, స్లోవేకియా దేశాల్లో ఐదు రోజుల పర్యటన చేపట్టనున్నారు. ఈ పర్యటనలో ఫ్రాన్స్‌కు ఎక్కువ ప్రాధాన్యం లభిస్తున్నప్పటికీ, స్లోవేకియా పర్యటనపై కూడా అంతర్జాతీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఎందుకంటే భారత ప్రధానమంత్రి ఒకరు స్లోవేకియాను ద్వైపాక్షికంగా సందర్శించడం ఇదే తొలిసారి. దీంతో భారత విదేశాంగ వ్యూహంలో ఈ చిన్న యూరోపియన్ దేశానికి పెరుగుతున్న ప్రాధాన్యంపై చర్చ జరుగుతోంది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూన్ 13 నుంచి 18 వరకు ఫ్రాన్స్, స్లోవేకియా దేశాల్లో ఐదు రోజుల పర్యటన చేపట్టనున్నారు. ఈ పర్యటనలో ఫ్రాన్స్‌కు ఎక్కువ ప్రాధాన్యం లభిస్తున్నప్పటికీ, స్లోవేకియా పర్యటనపై కూడా అంతర్జాతీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఎందుకంటే భారత ప్రధానమంత్రి ఒకరు స్లోవేకియాను ద్వైపాక్షికంగా సందర్శించడం ఇదే తొలిసారి. దీంతో భారత విదేశాంగ వ్యూహంలో ఈ చిన్న యూ రోపియన్ దేశానికి పెరుగుతున్న ప్రాధాన్యంపై చర్చ జరుగుతోంది. సుమారు 55 లక్షల జనాభా కలిగిన స్లోవేకియా భౌగోళికంగా చిన్న దేశమే అయినప్పటికీ, యూరప్ ఆర్థిక వ్యవస్థలో కీలక స్థానాన్ని సంపాదించుకుంది. ముఖ్యంగా ఆటోమొబైల్ తయారీలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. తలసరి కార్ల ఉత్పత్తిలో ప్రపంచంలోనే అగ్రస్థానాల్లో నిలుస్తున్న ఈ దేశంలో అనేక అంతర్జాతీయ వాహన తయారీ సంస్థలు తమ భారీ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేశాయి. దీంతో ఆటోమొబైల్, ఇంజనీరింగ్, అధునాతన తయారీ రంగాల్లో స్లోవేకియా కీలక కేంద్రంగా మారింది. భారతదేశం ప్రస్తుతం 'మేక్ ఇన్ ఇండియా', పారిశ్రామిక విస్తరణ, ప్రపంచ సరఫరా గొలుసుల్లో కీలక భాగస్వామ్యం వంటి లక్ష్యాలతో ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో స్లోవేకియాతో భాగస్వామ్యం భారత తయారీ రంగానికి కొత్త అవకాశాలను తీసుకురాగలదని నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఆటోమొబైల్, ఇంజనీరింగ్, ఎలక్ట్రిక్ వాహనాలు, అధునాతన సాంకేతిక రంగాల్లో పెట్టుబడులు, సాంకేతిక సహకారం పెరిగే అవకాశం ఉంది. ఇటీవలి కాలంలో భారతదేశం తన యూరప్ వ్యూహాన్ని మరింత విస్తరించింది. ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ వంటి సంప్రదాయ భాగస్వామ్య దేశాలతో పాటు మధ్య, తూర్పు యూరప్ దేశాలతోనూ సంబంధాలను బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఈ వ్యూహంలో భాగంగానే స్లోవేకియాకు ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోంది. అంతేకాకుండా స్లోవేకియా యూరోపియన్ యూనియన్ (ఈయూ), నాటో (చీఝూ) సభ్యదేశం కావడం కూడా భారత్‌కు వ్యూహాత్మకంగా కీలకం. ఈ దేశంతో బలమైన సంబంధాలు ఏర్పడితే యూరప్ మార్కెట్లలో భారత సంస్థలకు మరింత ప్రాముఖ్యత లభించడంతో పాటు, పెట్టుబడులు, సాంకేతికత, రక్షణ, ఆవిష్కరణ రంగాల్లో సహకారం పెరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రపంచ ఆర్థిక, భౌగోళిక రాజకీయ పరిస్థితులు వేగంగా మారుతున్న నేపథ్యంలో కొత్త భాగస్వామ్యాలను అన్వేషించే దిశగా భారత్ అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ స్లోవేకియా పర్యటన కేవలం దౌత్యపరమైన కార్యక్రమం మాత్రమే కాదు, భారతదేశం రూపొందిస్తున్న విస్తృత యూరప్ వ్యూహంలో కీలక మైలురాయిగా భావిస్తున్నారు. చిన్న దేశమైనప్పటికీ, భవిష్యత్ ఆర్థిక, పారిశ్రామిక భాగస్వామ్యాల్లో స్లోవేకియా భారత్‌కు ముఖ్యమైన భాగస్వామిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## అహోబిలంలో యోగాంధ్ర వారోత్సవాలు



ఆళ్ళగడ్డ, జూన్, 11,: ఆళ్లగడ్డ మండలం లోని అహోబిలం గ్రామంలో గురువారం నాడు యోగాంధ్ర వారోత్సవాల ర్యాలీదనిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ నోడల్ అధికారి,నంద్యాల జిల్లా హౌసింగ్ పీడీ హరి గోపాల్ ఆళ్లగడ్డ మండలం ఎంపిడిఓ నూర్జహాన్ తోపాటు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.. మనిషి సంపూర్ణ ఆరోగ్యానికి ,మానసిక ఆరోగ్యానికి ప్రతినిత్యం యోగ సాధన చాలా అవసరమని పేర్కొన్నారు. నిత్య జీవితములో యోగా సాధనను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఆళ్లగడ్డ యంపి డి ఓ నూర్జ హాన్ తెలియ జేశారు.అనంతరం యోగ వ్యాయమము, యోగాసనాలను అధికారులు అందరూ అభ్యాసంచేయడం జరిగింది.

## మంగళమడక లో భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



ముదిగుబ్బ, జూన్, 11, (ఉదయభూమి):: ముదిగుబ్బ మండలం మంగళమడక గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 44 భూములను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ గురువారం క్షేత్రస్థాయిలో స్వయంగా సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత భూములకు సంబంధించిన రికార్డులను, ల్యాండ్ మ్యాప్‌లను (అడంగల్, ఎఫ్ఎంబి) దగ్గరుండి పరిశీలించారు. అనంతరం క్షేత్రస్థాయిలో భూమి యొక్క సరిహద్దులను, ప్రస్తుత స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ భూ రికార్డుల నిర్వహణలో ఎలాంటి తప్పులకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలవుతుందని ఆయన పేర్కొన్నారు. రికార్డుల ప్రకారం భూమి వివరాలను సరిచూసి, నివేదికలను సిద్ధం చేయాలని రెవెన్యూ అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ మహేశ్వర రెడ్డి ,ఎంపీడిఓ హజివలి రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు మరియు సంబంధిత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హాకీ ఛాంపియన్ షిప్ లో జిల్లా జట్టు విజయం సాధించాలి

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆకాంక్ష



అనంతపురం,జూన్, 11,: నేటి నుంచి ధర్మవరం వేదికగా జరుగుతున్న హాకీ సీనియర్ మెన్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో జిల్లా జట్టు ఘన విజయం సాధించాలని అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ ఆకాంక్షించారు. హాకీ అనంతపురం జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ మెన్స్ హాకీ జట్టు ఎంపిక ప్రక్రియ విజయవంతంగా పూర్తికావడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన యువ క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి అనంతపురం క్రీడా స్ఫూర్తిని చాటారని అభినందించారు. ట్రయల్స్ ద్వారా ఎంపికైన క్రీడాకారులు ప్రత్యేక శిక్షణా శిబిరాన్ని పూర్తి చేసి, జూన్ 12 నుంచి 15 వరకు సత్యసాయి జిల్లా ధర్మవరంలో జరగనున్న హాకీ ఆంధ్రప్రదేశ్ సీనియర్స్ మెన్ హాకీ ఛాంపియన్షిప్ -- 2026లో అనంతపురం జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించడం గర్వకారణమని ఎంపీ పేర్కొన్నారు. మన జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయాలతో అనంతపురం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఎంపికైన ప్రతి క్రీడాకారుడికి హృదయపూర్వక అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి యువతకు స్ఫూర్తిగా నిలవాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## సైనిక్ నగర్‌లో విద్యుత్ సమస్య పరిష్కారానికి చర్యలు

--- లో-వోల్టేజ్ సమస్యకు చెక్.. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



టెక్కలి, జూన్, 11,: టెక్కలి మండల పరిధిలోని సైనిక్ నగర్‌లో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న లో-వోల్టేజ్ సమస్య పరిష్కారానికి విద్యుత్ శాఖ చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ ఈఈ నరసింహ కుమార్ సైనిక్ నగర్‌లో జరుగుతున్న విద్యుత్ అభివృద్ధి పనులను పరిశీలించారు. స్థానికులు ఎదుర్కొంటున్న లో-వోల్టేజ్ సమస్యను విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వారు వెంటనే స్పందించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు అదనపు విద్యుత్ స్తంభాల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ పనులు పూర్తయిన అనంతరం సైనిక్ నగర్‌లో విద్యుత్ సరఫరా మెరుగుపడి, లో-వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకున్న విద్యుత్ శాఖ అధికారులకు టెక్కలి బీజేపీ మండల అధ్యక్షులు జర్జాన రాంజీ, సైనిక్ నగర్ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినకన స్టాలిన్, మల్లేశ్వరరావు, పైడి రవి, రాజు, బొడ్డేపల్లి గోపి, సుధాకర్, సురే ష్, బొడ్డేపల్లి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్‌కు షాక్.. మధ్యప్రదేశ్‌లో బీజేపీ ముగ్గురు రాజ్యసభ సభ్యులు ఎన్నిక ఏకగ్రీవం..!



మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించింది. బీజేపీ అభ్యర్థులు రజనీష్ అగర్వాల్, తరుణ్ చుగ్, మహేష్ కేవత్ ఏకగ్రీవంగా రాజ్యసభకు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో ఎన్నిక అనివార్యం కాకుండా పోయింది. దీంతో ఓటింగ్ నిర్వహించాల్సిన అవసరం లేకుండానే ముగ్గురు బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా విజేతలుగా ప్రకటించబడ్డారు.మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించింది. బీజేపీ అభ్యర్థులు రజనీష్ అగర్వాల్, తరుణ్ చుగ్, మహేష్ కేవత్ ఏకగ్రీవంగా రాజ్యసభకు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో ఎన్నిక అనివార్యం కాకుండా పోయింది. దీంతో ఓటింగ్ నిర్వహించాల్సిన అవసరం లేకుండానే ముగ్గురు బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా విజేతలుగా ప్రకటించబడ్డారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్, మధ్యప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి రజనీష్ అగర్వాల్, మధ్యప్రదేశ్ రాష్ట్ర మత్స్య సంక్షేమ బోర్డు మాజీ చైర్మన్ మహేష్ కేవత్ రాజ్యసభ అభ్యర్థులుగా ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. విజయం అనంతరం రజనీష్ అగర్వాల్, తరుణ్ చుగ్, మహేష్ కేవత్ మధ్యప్రదేశ్ అసెంబ్లీకి చేరుకుని తమ ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను స్వీకరించారు. మరోవైపు రాజస్థాన్‌లో కూడా రాజ్యసభ ఎన్నికల ప్రక్రియ ముగియగా, బీజేపీ నుంచి సతీష్ పూనియా, అల్కా గుర్జర్, కాంగ్రెస్ నుంచి నీరజ్ డాంగీ విజయం సాధించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత వీరిని ఎన్నికైన సభ్యులుగా ప్రకటించారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ వ్యవహారం రాజకీయంగా, న్యాయపరంగా ప్రాధాన్యత సంతరించుకుంది. తన నామినేషన్‌ను చట్టవిరుద్ధంగా తిరస్కరించారని ఆరోపిస్తూ ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం (జూన్ 12) విచారణ జరగనుంది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ అతుల్ ఎస్. చందుర్కర్‌ల ధర్మాసనం ఈ కేసును విచారించనుంది. మీనాక్షి తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తున్నారు. కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియ మధ్య ఈ పిటిషన్‌ను ఎలా స్వీకరించవచ్చని ధర్మాసనం ప్రశ్నించినప్పటికీ, న్యాయం కోసం కేసును పరిగణనలోకి తీసుకోవాలని సింఘ్వీ కోరారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం క్రిమినల్ కేసుల వివరాలను వెల్లడించలేదనే కారణంతో రిటర్నింగ్ అధికారి నామినేషన్‌ను తిరస్కరించారని, అది సరైన నిర్ణయం కాదని ఆయన వాదిస్తున్నారు. అయితే రిటర్నింగ్ అధికారి మాత్రం మీనాక్షి సమర్పించిన అఫిడవిట్ అసంపూర్ణంగా ఉందని పేర్కొన్నారు. నామినేషన్‌తో పాటు సమర్పించిన ఫారం-26లో కోర్టు ఫిర్యాదు వివరాలు పొందుపరచలేదని తన ఉత్తర్వులో స్పష్టం చేశారు. ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ బీజేపీ అభ్యర్థి మహేష్ కేవత్ కూడా రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. తెలంగాణలో నమోదైన కేసును మీనాక్షి తన అఫిడవిట్‌లో వెల్లడించలేదని ఆయన ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను కాంగ్రెస్ పక్షం ఖండిస్తోంది. కనీసం రెండేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉన్న కేసులను మాత్రమే వెల్లడించాల్సి ఉంటుందని, ఈ కేసులో కేవలం సమన్లు మాత్రమే జారీ అయ్యాయని అభిషేక్ సింఘ్వీ వాదిస్తున్నారు. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఈ వివాదానికి కీలక మలుపు తిప్పనుంది. రాజకీయ వర్గాలు కూడా ఈ కేసు ఫలితంపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

## ప్రపంచవ్యాప్తంగా ప్రధాని మోదీకి వెల్లువెత్తుతున్న అభినందనలు.. ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ ఏమన్నారంటే



భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ అభినందనలు తెలిపారు. భారతదేశ చరిత్రలోనే అత్యధిక కాలం ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన నాయకుడిగా గుర్తింపు పొందిన మోదీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ టిమ్ కుక్ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ప్రత్యేక పోస్టు చేశారు. ప్రజల జీవితాలను మెరుగుపరిచే ఆవిష్కరణలకు మద్దతు అందిస్తున్నందుకు ప్రధాని మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ అభినందనలు తెలిపారు. భారతదేశ చరిత్రలోనే అత్యధిక కాలం ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన నాయకుడిగా గుర్తింపు పొందిన మోదీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ టిమ్ కుక్ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ప్రత్యేక పోస్టు చేశారు. ప్రజల జీవితాలను మెరుగుపరిచే ఆవిష్కరణలకు మద్దతు అందిస్తున్నందుకు ప్రధాని మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. టిమ్ కుక్ పోస్టుకు స్పందించిన ప్రధాని మోదీ, గత కొన్ని రోజులుగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రజల నుంచి శుభాకాంక్షలు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి సందేశానికి వ్యక్తిగతంగా స్పందించడం సాధ్యం కాకపోయినా, అందరి ప్రేమాభిమానాలను హృదయపూర్వకంగా స్వీకరిస్తున్నానని తెలిపారు. భారతదేశానికి సేవ చేసే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని మోదీ అన్నారు. దేశ ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా స్థిరత్వం, సుపరిపాలన, అభివృద్ధికి మద్దతుగా ఓటు వేస్తున్నారని ప్రధాని పేర్కొన్నారు. 'వికసిత భారత్' లక్ష్య సాధన కోసం, 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు మరింత కృషి చేస్తానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, గత నెలలో ఆపిల్ సంస్థ ఆర్థిక ఫలితాల సందర్భంగా టిమ్ కుక్ భారత మార్కెట్‌పై ప్రత్యేకంగా స్పందించారు. జనవరి-మార్చి త్రైమాసికంలో కంపెనీ ప్రపంచవ్యాప్తంగా బలమైన వృద్ధిని నమోదు చేసిందని, అభివృద్ధి చెందిన దేశాలతో పాటు వర్ధమాన మార్కెట్లలో కూడా రికార్డు స్థాయి ఆదాయాలు సాధించినట్లు వెల్లడించారు. ముఖ్యంగా భారతదేశంలో రెండంకెల వృద్ధి నమోదైందని, గత కొన్నేళ్లుగా దేశంలో ఆపిల్ వ్యాపారం నిరంతరం విస్తరిస్తుండటం సంతోషకరమని పేర్కొన్నారు. భారతీయ వినియోగదారులతో మరింత అనుసంధానం కావడం కంపెనీ దీర్ఘకాల వ్యూహంలో కీలక భాగమని టిమ్ కుక్ వివరించారు.


Printed by: komalagunta Nageswara Rao D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, Published by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Owned by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Printed at : Deepak roshan Graphics Digital&Mutt colour printers, D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, published at :D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Editor : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District,